తెలుగు వెలుగు విరబూసిన తెలంగాణము !

సకల కళలు శోభిల్లే స్వర్ణధామము !!







# తీయనైన తెలుగు
# తెలంగాణ వెలుగు

తెలంగాణ ప్రభుత్వ ఉగాది కానుక




**తెలంగాణ జిల్లాలు**

# తెలంగాణ

కోటి తెలుగుల బంగారు కొండక్రింద
పరచుకొన్నట్టి సరసులోపల వసించి
ప్రొద్దుప్రొద్దున అందాల పూలు పూయు
నా తెలంగాణతల్లి కంజాతవల్లి


ఎల్లోరా గుహలందున పల్లవించి
వేయి స్తంభాల గుడిలోన విరులు పూచి
శిల్పియులిముక్కులో వికసించినట్టి
నా తెలంగాణ, కోటి అందాల జాణ

మూగబోయిన కోటి తమ్ముల గళాల
పాట పలికించి కవితాజవమ్ము కూర్చి
నా కలానకు బలమిచ్చి నడపి నట్టి
నా తెలంగాణ కోటి రత్నాల వీణ

**- దాశరథి కృష్ణమాచార్య**

# తీయనైన తెలుగు
# తెలంగాణ వెలుగు

(సాంస్కృతిక కర దీపిక)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**తీయనైన తెలుగు - తెలంగాణ వెలుగు**

సాంస్కృతిక కరదీపిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ


మొదటి ప్రచురణ

మార్చ్ 18, 2018, ఉగాది

చైత్ర శుద్ధ పాడ్యమి విళంబి నామ సంవత్సరం



మార్గదర్శకులు :

**ఆచార్య రవ్వా శ్రీహరి**

**దేశపతి శ్రీనివాస్**

కూర్పు :

**రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణాసంస్థ**

హైదరాబాద్, తెలంగాణ.



వెల : అమూల్యం (ఉచిత పంపిణీ కోసం ఉద్దేశించినది)



# సందేశం

ఒక జాతి ఆత్మ ఆజాతి సంస్కృతిలో ప్రతిబింబిస్తుంది !

మూలాలను మరచిన జాతి పరాధీనమవుతుంది. కనుక మనదైన సంస్కృతి, సంప్రదాయాలను, జీవన మూల్యాలను కాపాడుకోవటం మనందరి విధి.

మన సామాజిక విలువలు, సంబంధాలు, మన ప్రాకృతిక, చారిత్రక అంశాలతో ముడిపడిన పండుగ, పబ్బాలు మరచిపోయి, మనదికాని విష సంస్కృతి వ్యామోహంలో, అనుకరణలో పడి కొట్టుకపోతున్నాం.

తెలంగాణ ఉద్యమం మనలో సాంస్కృతిక స్పృహను పెంచింది. తెలంగాణ ఆవిర్భావం మన సంస్కృతీ వికాసానికి దారులు వేసింది. నవవసంతం కుసుమించే విళంబినామ సంవత్సరం ఉగాది వేళ "తీయనైన తెలుగు – తెలంగాణ వెలుగు" అనే ఈ చిన్న పుస్తకాన్ని మీ అందరికీ కానుకగా అందిస్తున్నాను.

ఈ పుస్తకం రాష్ట్ర వ్యాప్తంగాను, దేశ విదేశాలలోను తెలుగు భాషా సంస్కృతులను అభిమానించేవారందరికి 'సంక్షిప్త సాంస్కృతిక కరదీపిక'గా ఉపయోగపడుతుంది. అందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు.

**కల్వకుంట్ల చంద్రశేఖరరావు**
**ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ప్రార్థన | 5 |
| 2. | వర్ణమాల | 6 |
| 3. | తెలుగు సంవత్సరాలు | 7 |
| 4. | తిథులు – వారాలు | 9 |
| 5. | పక్షాలు – అయనాలు | 10 |
| 6. | మాసాలు, ఋతువులు | 11 |
| 7. | కార్తెలు | 12 |
| 8. | నక్షత్రాలు – రాశులు | 13 |
| 9. | వేదాలు – ఉపనిషత్తులు పురాణాలు – ఇతిహాసాలు | 14 |
| 10. | యుగాలు | 18 |
| 11. | ప్రాచీన కాలగణనం | 19 |
| 12. | తెలంగాణలో పూర్వం వాడుకలో ఉన్న కొలమానాలు | 21 |
| 13. | ప్రాచీన సంఖ్యామానం | 25 |
| 14. | పండుగలు, పండుగల పాటలు | 26 |
| 15. | రాష్ట్ర చిహ్నాలు | 41 |
| 16. | తెలంగాణ కళలు, వాయిద్య పరికరాలు | 43 |
| 17. | మన పంటలు – ఆహారం | 49 |
| 18. | మన ఆటలు | 52 |
| 19. | నీతి పద్యాలు | 54 |
| 20. | తెలంగాణను పరిపాలించిన రాజవంశాలు | 58 |
| 21. | తెలంగాణ చరిత్ర – ముఖ్య సంఘటనలు | 60 |

# 1. ప్రార్థన



తొండము నేక దంతమును దోరపు బొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జురూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ ఓయి గణాధిప! నీకు మ్రొక్కెదన్.



తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్ నీవు నా
యుల్లంబందున నిల్చి జృంభణముగానుక్తుల్ సుశబ్దంబు శో
భిల్లం బల్కుము నాదు వాక్కునను సంప్రీతిన్ జగన్మోహినీ!
ఫుల్లబ్జాక్షి! సరస్వతీ! భగవతీ! పూర్ణేందు బింబాననా!



గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః।
గురుస్సాక్షాత్పరంబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః।।

# 2. వర్ణమాల

## అచ్చులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | | | | |

## హల్లులు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | |
| త | థ | ద | ధ | న | | | |
| ప | ఫ | బ | భ | మ | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ |
| ళ | క్ష | ఱ | | | | | |

## ఉభయాక్షరాలు

ఁ ం ః

## అంకెలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ౧ | ౨ | ౩ | ౪ | ౫ | ౬ | ౭ | ౮ | ౯ | ౦ |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 0 |

# 3. తెలుగు సంవత్సరాలు

మనకు ఉగాది సంవత్సరాది. చాంద్రమానం ప్రకారం దీనిని జరుపుకుంటాం. ఆంగ్ల సంవత్సరం మారినప్పుడు సంఖ్య మారుతుంది. కానీ తెలుగు సంవత్సరాదికి పేరు మారుతుంది. దక్షప్రజాపతి కుమార్తెల పేర్లమీదుగా ఈ పేర్లు వచ్చాయని నానుడి. 60 సంవత్సరాల కాలచక్రం ఒక ఆవృత్తి.

| | | |
|---|---|---|
| 1. ప్రభవ | 8. భవ | 15. వృష |
| 2. విభవ | 9. యువ | 16. చిత్రభాను |
| 3. శుక్ల | 10. ధాత | 17. స్వభాను |
| 4. ప్రమోదూత | 11. ఈశ్వర | 18. తారణ |
| 5. ప్రజోత్పత్తి | 12. బహుధాన్య | 19. పార్థివ |
| 6. ఆంగీరస | 13. ప్రమాధి | 20. వ్యయ |
| 7. శ్రీముఖ | 14. విక్రమ | 21. సర్వజిత్తు |

22. సర్వధారి
23. విరోధి
24. వికృతి
25. ఖర
26. నందన
27. విజయ
28. జయ
29. మన్మథ
30. దుర్ముఖి
31. హేవళంబి
32. విళంబి *
33. వికారి
34. శార్వరి
35. ప్లవ
36. శుభకృత్
37. శోభకృత్
38. క్రోధి
39. విశ్వావసు
40. పరాభవ
41. ప్లవంగ
42. కీలక
43. సౌమ్య
44. సాధారణ
45. విరోధికృత్
46. పరీధావి
47. ప్రమాదీచ
48. ఆనంద
49. రాక్షస
50. నల
51. పింగళ
52. కాళయుక్తి
53. సిద్ధార్థి
54. రౌద్రి
55. దుర్మతి
56. దుందుభి
57. రుధిరోద్గారి
58. రక్తాక్షి
59. క్రోధన
60. అక్షయ

*** 60 సంవత్సరాలు పూర్తయిన తరవాత మరల అవే వస్తవి.**
**2018 మార్చ్ 18వ తేది నుండి**
**విళంబి నామ సంవత్సరం మొదలైతుంది.**

# 4. తిథులు, వారాలు

## తిథులు–15

| | | |
|---|---|---|
| పాడ్యమి–1 | షష్ఠి–6 | ఏకాదశి–11 |
| విదియ–2 | సప్తమి–7 | ద్వాదశి–12 |
| తదియ–3 | అష్టమి–8 | త్రయోదశి–13 |
| చవితి–4 | నవమి–9 | చతుర్దశి–14 |
| పంచమి–5 | దశమి–10 | పూర్ణిమ–15 లేదా<br>అమావాస్య–15 |

## వారాలు–7

| తెలుగు | సంస్కృతం |
|---|---|
| 1. ఆదివారం | 1. భానువారం |
| 2. సోమవారం | 2. ఇందువారం |
| 3. మంగళవారం | 3. భౌమవారం |
| 4. బుధవారం | 4. సౌమ్యవారం |
| 5. గురు(బేస్త)వారం | 5. బృహస్పతివారం |
| 6. శుక్రవారం | 6. భృగువారం |
| 7. శనివారం | 7. స్థిరవారం |

# ౫. పక్షాలు - అయనాలు

## పక్షాలు–2

1) **శుక్లపక్షం :** పాడ్యమి నుండి పున్నమ వరకు 15 రోజుల కాలం. చంద్రుని కళలు రోజురోజుకు కొద్దికొద్దిగా పెరుగుతూ ఉంటాయి.

2) **కృష్ణపక్షం :** (పున్నమ తర్వాత) పాడ్యమి నుండి అమావాస్య వరకు 15 రోజుల కాలం. ఈ కాలంలో చంద్రుని కళలు రోజురోజుకు కొద్దికొద్దిగా తగ్గుతాయి. అమవాస్య రోజు చంద్రుడు కనిపించడు.

## అయనాలు–2

1) **ఉత్తరాయణం :** మకర సంక్రమణం (సంక్రాంతి రోజు దాదాపు జనవరి 14) నుండి కర్కాటక సంక్రమణం రోజు (దాదాపు జులై 14) వరకు.

2) **దక్షిణాయనం :** కర్కాటక సంక్రమణం (దాదాపు జులై 15) నుండి మకర సంక్రమణం (దాదాపు జనవరి 13) వరకు.

# 6. మాసాలు, ఋతువులు

## మాసములు - ఋతువులు

కాలాన్ని లెక్కించడంలో చాంద్రమానం, సౌరమానం, బార్హస్పత్యమానం మొదలైన పద్ధతులున్నాయి. తెలుగు వారు చాంద్రమానాన్ని అనుసరిస్తారు. ఇందులో చంద్రుని గమనాన్ని బట్టి లెక్కించడం జరుగుతుంది. పున్నమ రోజు ఏ నక్షత్రం ఉంటే ఆ పేరు ఆ నెలకు పెట్టడం జరుగుతుంది. ఉదా: పున్నమ నాడు కృత్తిక నక్షత్రముంటే అది కార్తీక మాసం.

| మాసములు | ఋతువులు |
|---|---|
| 1. చైత్ర, వైశాఖములు | 1. వసంత ఋతువు |
| 2. జ్యేష్ఠ, ఆషాఢములు | 2. గ్రీష్మ ఋతువు |
| 3. శ్రావణ, భాద్రపదములు | 3. వర్ష ఋతువు |
| 4. ఆశ్వయుజ, కార్తీకములు | 4. శరదృతువు |
| 5. మార్గశిర, పుష్యములు | 5. హేమంత ఋతువు |
| 6. మాఘ, ఫాల్గుణములు | 6. శిశిర ఋతువు |

# 7. కార్తెలు

ప్రతి సంవత్సరం కింద చూపిన తేదీలకు ఒకటి రెండు రోజులు అటు ఇటుగా కార్తెలు వస్తాయి. వ్యవసాయదారులు ఈ కార్తెల ఆధారంగా తమ పనులను చేసుకుంటారు. కృత్తికకార్తెను కత్తెర్లు, మృగశిరకార్తెను ముర్గంబూనింది, పునర్వసును పెద్దపుష్యమి, పుష్యమికార్తెను చినపుష్యమి, ఆశ్లేషను అసలేరు అని అంటారు.

| | |
|---|---|
| 1. అశ్వినికార్తె | :13 ఏప్రిల్ |
| 2. భరణికార్తె | :27 ఏప్రిల్ |
| 3. కృత్తికకార్తె | :11 మే |
| 4. రోహిణికార్తె | :25 మే |
| 5. మృగశిరకార్తె | :8 జూన్ |
| 6. ఆర్ద్రకార్తె | :22 జూన్ |
| 7. పునర్వసుకార్తె | :6 జులై |
| 8. పుష్యమికార్తె | :20 జులై |
| 9. ఆశ్లేషకార్తె | :3 ఆగష్టు |
| 10. మఖకార్తె | :17 ఆగష్టు |
| 11. పుబ్బకార్తె | :30 ఆగష్టు |
| 12. ఉత్తరకార్తె | :13 సెప్టెంబర్ |
| 13. హస్తకార్తె | :27 సెప్టెంబర్ |
| 14. చిత్తకార్తె | :10 అక్టోబర్ |
| 15. స్వాతికార్తె | :24 అక్టోబర్ |
| 16. విశాఖకార్తె | :6 నవంబర్ |
| 17. అనూరాధకార్తె | :19నవంబర్ |
| 18. జ్యేష్ఠకార్తె | :2 డిసెంబర్ |
| 19. మూలకార్తె | :15 డిసెంబర్ |
| 20. పూర్వాషాఢకార్తె | :28 డిసెంబర్ |
| 21. ఉత్తరాషాఢకార్తె | :11 జనవరి |
| 22. శ్రవణకార్తె | :24 జనవరి |
| 23. ధనిష్ఠకార్తె | :6 ఫిబ్రవరి |
| 24. శతభిషకార్తె | :19 ఫిబ్రవరి |
| 25. పూర్వాభాద్రకార్తె | :4 మార్చి |
| 26. ఉత్తరాభాద్రకార్తె | :17 మార్చి |
| 27. రేవతికార్తె | :31 మార్చి |

# 8. నక్షత్రాలు, రాశులు

## నక్షత్రాలు : 27

| | | |
|---|---|---|
| 1. అశ్విని | 2. భరణి | 3. కృత్తిక |
| 4. రోహిణి | 5. మృగశిర | 6. ఆర్ద్ర |
| 7. పునర్వసు | 8. పుష్యమి | 9. ఆశ్లేష |
| 10. మఖ | 11. పుబ్బ | 12. ఉత్తర |
| 13. హస్త | 14. చిత్త | 15. స్వాతి |
| 16. విశాఖ | 17. అనూరాధ | 18. జ్యేష్ఠ |
| 19. మూల | 20. పూర్వాషాఢ | 21. ఉత్తరాషాఢ |
| 22. శ్రవణము | 23. ధనిష్ఠ | 24. శతభిషము |
| 25. పూర్వాభాద్ర | 26. ఉత్తరాభాద్ర | 27. రేవతి |

## రాశులు -12

| | | |
|---|---|---|
| 1. మేషం | 2. వృషభం | 3. మిథునం |
| 4. కర్కాటకం | 5. సింహం | 6. కన్య |
| 7. తుల | 8. వృశ్చికం | 9. ధనుస్సు |
| 10. మకరం | 11. కుంభం | 12. మీనం |

# 9. వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు

## వేదాలు

**చతుర్వేదాలు :**

1. ఋగ్వేదం
2. యజుర్వేదం
3. సామవేదం
4. అథర్వణవేదం

**పంచభూతాలు :**

1. భూమి
2. జలము
3. అగ్ని
4. వాయువు
5. ఆకాశం

**షట్ రుచులు :**

1. తీపి
2. పులుపు
3. కారం
4. వగరు
5. చేదు
6. ఉప్పు

## సప్త ఋషులు :

1. వశిష్ఠుడు
2. అత్రి
3. గౌతముడు
4. కశ్యపుడు
5. భరద్వాజుడు
6. జమదగ్ని
7. విశ్వామిత్రుడు

## అష్ట దిక్కులు :

1. తూర్పు
2. దక్షిణం
3. పడమర
4. ఉత్తరం
5. ఆగ్నేయం
6. నైరృతి
7. వాయవ్యం
8. ఈశాన్యం

## నవరత్నాలు :

1. మౌక్తికం
2. పద్మరాగం
3. వజ్రం
4. ప్రవాళం
5. మరకతం
6. నీలం
7. గోమేధికం
8. పుష్యరాగం
9. వైడూర్యం

## దశావతారాలు :

1. మత్స్యావతారం
2. కూర్మావతారం
3. వరాహావతారం
4. నారసింహావతారం
5. వామనావతారం
6. పరశురామావతారం
7. శ్రీరామావతారం
8. కృష్ణావతారం
9. బుద్ధావతారం
10. కల్కి అవతారం

## ఉపనిషత్తులు

వేదములను అనుసరించి 'ఉపనిషత్తులు' ఏర్పడినవి. ఉపనిషత్తులలో ఉత్తమతత్త్వం, వేదాంతం, నీతిధర్మాలు వివరించబడినవి. ఉపనిషత్తులు 108. అందులో ముఖ్యమైన పదింటిని 'దశోపనిషత్తులు' అంటారు. అవి :

1) ఈశావాస్యోపనిషత్తు
2) కేనోపనిషత్తు
3) ముండకోపనిషత్తు
4) మాండుక్యోపనిషత్తు
5) తైత్తిరీయోపనిషత్తు
6) ఐతరేయోపనిషత్తు
7) ఛాందోగ్యోపనిషత్తు
8) కఠోపనిషత్తు
9) ప్రశ్నోపనిషత్తు
10) బృహదారణ్యకోపనిషత్తు

## ఇతిహాసాలు

1. రామాయణం    2. మహాభారతం

## పురాణాలు

శ్లో॥ మద్వయం భద్వయం చైవ బ్రత్రయం వచతుష్టయమ్।
అనాపలింగకూస్కాని పురాణాని పృథక్ పృథక్॥

('మ' కారంతో ఆరంభమయ్యేవి - 2; 'భ' తో ఆరంభమయ్యేవి-2; 'బ' అక్షరంతో ఆరంభమయ్యేవి-3; 'వ' కారంతో ఆరంభమయ్యేవి-4; 'అ, నా, ప, లిం, గ, కూ, స్కా' అనే అక్షరాలతో ఆరంభమయ్యేవి ఒక్కొక్కటి చొప్పున-7; మొత్తం 18 పురాణాలు ఉన్నవి.)

1. మత్స్యపురాణం
2. మార్కండేయపురాణం
3. భాగవతపురాణం
4. భవిష్యపురాణం
5. బ్రహ్మపురాణం
6. బ్రహ్మాండపురాణం
7. బ్రహ్మవైవర్తపురాణం
8. వరాహపురాణం
9. వామనపురాణం
10. విష్ణుపురాణం
11. వాయుపురాణం
12. అగ్నిపురాణం
13. నారదపురాణం
14. పద్మపురాణం
15. లింగపురాణం
16. గరుడపురాణం
17. కూర్మపురాణం
18. స్కాందపురాణం

# ౧౦. యుగాలు

ప్రాచీనులు ప్రపంచకాలాన్ని నాలుగు యుగాలుగా భావించారు.

1) కృతయుగం 2) త్రేతాయుగం

3) ద్వాపరయుగం 4) కలియుగం

ఒక్కొక్క యుగానికి ఇన్ని యేండ్లని నిర్ణయించారు. పై నాలుగింటిలో మూడు గడిచిపోయినవి. ఇప్పుడు జరిగేది కలియుగము.

1) కృతయుగం - 17 లక్షల 28 వేల యేండ్లు

2) త్రేతాయుగం - 12 లక్షల 96 వేల యేండ్లు

3) ద్వాపరయుగం - 8 లక్షల 64 వేల యేండ్లు

4) కలియుగం - 4 లక్షల 32 వేల యేండ్లు

ఈ నాలుగు కలిస్తే మహాయుగం = 43,20,000 సంవత్సరాలు.

# II. ప్రాచీన కాల గణనం

| | |
|---|---|
| 60 తత్పరలు | - 1 పర |
| 60 పరలు | - 1 విలిప్త |
| 60 విలిప్తలు | - 1 లిప్త (3/ 5 సెకను) |
| 60 లిప్తలు | - 1 విఘడియ (25 సెకనులు) |
| 60 విఘడియలు | - 1 ఘడియ (24 నిమిషాలు) |
| 60 ఘడియలు | - 1 రోజు (24 గంటలు) |
| 2 1/2 విఘడియలు | - 1 నిమిషం |
| 2 1/2 ఘడియలు | - 1 గంట |
| 48 నిమిషాలు | - 1 ముహూర్తం |
| 30 ముహూర్తములు | - 1 రోజు |
| 1 విఘడియ | - 24 సెకన్లు |
| 1 ఘడియ | - 24 నిమిషాలు |
| 3 గంటలు | - 1 ఝాము |

| | |
|---|---|
| 8 ఘూములు | – 1 రోజు |
| 7 రోజులు | – 1 వారం |
| 15 రోజులు | – 1 పక్షం |
| 2 పక్షములు | – 1 మాసం |
| 2 మాసములు | – 1 ఋతువు |
| 3 ఋతువులు | – 1 అయనం |
| 2 ఆయనాలు | – 1 సంవత్సరం |
| 12 సంవత్సరాలు | – 1 పుష్కరం |
| 10 సంవత్సరాలు | – 1 దశాబ్దం |
| 100 సంవత్సరాలు | – 1 శతాబ్దం |
| 1000 సంవత్సరాలు | – 1 సహస్రాబ్దం |
| 4 యుగములు | – 1 మహాయుగం |
| 71 మహాయుగాలు | – 1 మన్వంతరం |
| 1000 మహాయుగాలు | – 1 కల్పం |
| 1 కల్పం బ్రహ్మదేవునికి | – 1 పగలు |
| 2 కల్పాలు బ్రహ్మదేవునికి | – 1 రోజు |
| 360 బ్రహ్మ దినములు | – బ్రహ్మకు 1 సంవత్సరం |

# 12. తెలంగాణలో పూర్వం వాడుకలో ఉన్న కొలమానాలు

## ద్రవ్యమానం

| | | |
|---|---|---|
| దమ్మిడి | - | 1 పైస |
| ఒక అణా | - | 6 పైసలు |
| బేడ | - | 12 పైసలు (దో అణా) |
| చారాణ | - | 24 పైసలు (వ్యవహారంలో 25 పైసలు/పావులా) |
| ఆఠాణ | - | 48 పైసలు (వ్యవహారంలో 50 పైసలు) |
| బారాణ | - | 72 పైసలు (వ్యవహారంలో 75 పైసలు) |
| సోలాణ | - | 96 పైసలు (వ్యవహారంలో 100 పైసలు- రూపాయి) |

## ఘన పదార్థాలను కొలిచే పద్ధతులు

| | | |
|---|---|---|
| గిద్దె | - | 50 గ్రాములు (దాదాపు) |
| పిరిచిట్టి | - | 250 గ్రాములు (దాదాపు) |

| | | |
|---|---|---|
| అరసోల | - | 2 పిరిచిట్టిలు (500 గ్రాములు) |
| సోల | - | 1 కేజి (దాదాపు) |
| తవ్వెడు | - | 2 సోలలు (2 కేజీలు) |
| మానెడు | - | 2 తవ్వలు (4 కేజీలు) |
| అడ్డెడు | - | 2 మానెడ్లు (8 కేజీలు) |
| కుంచెడు | - | 2 అడ్డెడ్లు (16 కేజీలు) |
| ఇరుస | - | 2 కుంచెలు (32 కేజీలు) |
| తూమెడు | - | 4 కుంచాలు (50 కేజీలు) |
| గిద్దెడు | - | 2 తూములు (100 కేజీలు) |

## ద్రవ పదార్థాలను కొలిచే పద్ధతులు

| | | |
|---|---|---|
| అర్ధ పావు | - | 1/8 లీటరు (125 మి.లీ.) |
| పావుశేరు | - | 250 మి.లీ. |
| అర్ధశేరు | - | 500 మి.లీ. |
| శేరు | - | 1000 మి.లీ. |
| సవశేరు | - | 1250 మి.లీ. |

## పొడవులను కొలిచే పద్ధతులు

| | | |
|---|---|---|
| బెత్తెడు | - | 3 అంగుళాలు (దాదాపు) |
| జానెడు | - | 3 బెత్తెలు (దాదాపు 9 అంగుళాలు) |
| అడుగు | - | 12 అంగుళాలు |
| మూర | - | 2 జానెలు (దాదాపు 18 అంగుళాలు) |
| గజం | - | 3 అడుగులు (1 మీటర్ కంటే తక్కువ) |
| ఫర్లాంగు | - | 220 గజాలు |
| మైలు | - | 8 ఫర్లాంగులు |
| క్రోసు | - | 2 మైళ్లు |
| ఆమడ/పరువు | - | 8 మైళ్లు |

## భూములను కొలిచే పద్ధతులు

| | | |
|---|---|---|
| ఒక గుంట | - | 121 చదరపు గజాలు |
| 40 గుంటలు | - | ఒక ఎకరం |
| 100 గుంటలు | - | ఒక హెక్టారు (2 1/2 ఎకరాలు) |
| ఒక ఎకరం | - | 4840 చ.గజాలు |
| ఒక గొలుసు | - | 33 ఫీట్లు |
| 40 గొలుసులు | - | ఒక ఎకరం |

## బంగారం తూచే పద్ధతులు

| | | |
|---|---|---|
| గురిజెత్తు | - | 121 మిల్లీ గ్రా. |
| మాసమెత్తు | - | 8 గురిజలు |
| వీసమెత్తు | - | 729 మిల్లీ గ్రా. |
| బేడెత్తు | - | 2 అణాలు |
| చుక్కెత్తు | - | పావుతులం |
| 8 అణాలు | - | అర తులం (5.832 గ్రా.) |
| తులం | - | 11.664 గ్రాములు |
| తక్కెడు | - | 150 తులాలు |
| మణుగు | - | 8 తక్కెళ్ళు |
| క్యారెట్ | - | 200 మిల్లీ గ్రా. |
| 5 క్యారెట్లు | - | 1 గ్రాము |

# 13. ప్రాచీన సంఖ్యామానం

**సంఖ్యామానము :**

| | | |
|---|---|---|
| 100 | శత | $10^2$ |
| 1000 | సహస్ర | $10^3$ |
| 10000 | అయుత | $10^4$ |
| 100000 | నియుత | $10^5$ |
| 1000000 | ప్రయుత | $10^6$ |
| 10000000 | అర్బుద | $10^7$ |
| 100000000 | న్యర్బుద | $10^8$ |
| 1000000000 | పద్మ | $10^9$ |
| 10000000000 | ఖర్వ | $10^{10}$ |
| 100000000000 | నిఖర్వ | $10^{11}$ |
| 1000000000000 | మహాపద్మ | $10^{12}$ |
| 10000000000000 | శంఖ | $10^{13}$ |
| 100000000000000 | జలధి | $10^{14}$ |
| 1000000000000000 | అక్షతి | $10^{15}$ |
| 10000000000000000 | క్షోణి | $10^{16}$ |

# 14. పండుగలు, పండుగ పాటలు

## మన పండుగలు

1) చైత్ర శుద్ధ పాడ్యమి - ఉగాది
2) చైత్ర శుద్ధ నవమి - శ్రీరామనవమి
3) జ్యేష్ఠ పూర్ణిమ - ఏరువాక పున్నమి / వటసావిత్రి వ్రతం
4) ఆషాఢ శుద్ధ ఏకాదశి - తొలి ఏకాదశి
5) శ్రావణ శుద్ధ పూర్ణిమ - రాఖీ పూర్ణిమ
6) శ్రావణ కృష్ణ అష్టమి - కృష్ణాష్టమి
7) శ్రావణ కృష్ణ అమావాస్య - పొలాల అమావాస్య
8) శ్రావణ కృష్ణ అమావాస్య - బొడ్డెమ్మలు ప్రారంభం
9) శ్రావణ మాసం - రెండవ శుక్రవారం పౌర్ణమికి ముందు - వరలక్ష్మీవ్రతం

| | | | |
|---|---|---|---|
| 10) | భాద్రపద శుద్ధ చవితి | – | గణేశ చతుర్థి |
| 11) | భాద్రపద అమావాస్య | – | మహాలయ అమావాస్య |
| 12) | భాద్రపద అమావాస్య నుండి తొమ్మిది రోజులు | – | బతుకమ్మ పండుగ |
| 13) | ఆశ్వయుజ శుక్ల దశమి | – | విజయదశమి (దసరా) |
| 14) | ఆశ్వయుజ కృష్ణ చతుర్దశి | – | నరక చతుర్దశి |
| 15) | ఆశ్వయుజ కృష్ణ అమావాస్య | – | దీపావళి |
| 16) | కార్తీక శుద్ధ చవితి | – | నాగుల చవితి |
| 17) | పుష్యమాసం | – | మకర సంక్రాంతి |
| 18) | మాఘ శుద్ధ పంచమి | – | శ్రీ పంచమి |
| 19) | మాఘ కృష్ణ చతుర్దశి | – | మహాశివరాత్రి |
| 20) | ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ | – | హోళి |

## మహమ్మదీయుల (ముసల్మాను) పండుగలు

1) **మొహర్రం :** దీనిని మనం 'పీర్ల పండుగ' అంటాం. గ్రామాలలో ముస్లింలు, హిందువులు కలిసి పాటలు పాడుకుంటూ ఈ పండుగ జరుపుకుంటారు.

2) **రంజాన్ :** ముస్లింలకిది ముఖ్యమైన పండుగ. హిజిరీ శకములో ఇది ఒక నెల. ఆ నెలలోనే దేవుడు మహమ్మద్ ప్రవక్తకు ఖురాన్ గ్రంథాన్ని తెలియజేశాడు. రంజాన్ నెల ఉపవాసాలకు ప్రసిద్ధి.

3) **ఈదుల్ ఫితర్ :** ఈ పండుగనాడు దానధర్మాలు చేస్తారు.

4) **బక్రీద్ :** హిజిరీ నెలల్లో ఒకటైన జిలహజ్ నెలలో 10వ దినాన ఈ పండుగ చేస్తారు. దీనిని త్యాగానికి గుర్తుగా జరుపుకుంటారు.

5) **మిలాదున్నబి :** ఇది మహమ్మద్ ప్రవక్త జన్మదినం. దీన్ని ముస్లింలు అత్యంతఘనంగా జరుపుకుంటారు.

## క్రైస్తవుల పండుగలు

1) **క్రిస్మస్ :** డిసెంబర్ 25వ తేదీ రోజు జరుపుకుంటారు. ఇది క్రీస్తు పుట్టిన రోజు.

2) **గుడ్‌ఫ్రైడే :** క్రీస్తు శిలువ చేయబడిన రోజు. ఈ రోజు క్రైస్తవులందరు చర్చికు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

3) **ఈస్టర్ :** క్రీస్తు పునరుత్థానమయ్యే రోజును ఈస్టర్ డే గా జరుపుకుంటారు.

# పండుగల పాటలు

## బొడ్డెమ్మ పాట (గుజ్జన్నగుళ్ళ పాట)

సోల్ పంటలు పండంగ
బియ్యం పరకలెత్తంగ
దేవిం దేవర కొలువంగ
దేవిం తేరా నందన్న
ఆకు వనములో పోకలతోటలో
అనంతలక్ష్మికి శృంగారగౌరికి
గుజ్జన్నాగుళ్ళు గౌరికి గుజ్జన్నాగుళ్ళు

## బతుకమ్మపాట

ఇద్దరక్క చెల్లెల్లు ఉయ్యాలో
ఒక్కడే మా యన్న ఉయ్యాలో
ఎట్లత్తు చెల్లెలా ఉయ్యాలో
ఏరుకు ఎలుపల్లి ఉయ్యాలో
తలుపులకు తాళాలు ఉయ్యాలో

ఒక్కూరికిచ్చిరుయ్యాలో
వచ్చున్నపోడు ఉయ్యాలో
ఏరడ్డమాయె ఉయ్యాలో
తలుపులడ్డమాయె ఉయ్యాలో
వెండీ చీలాలు ఉయ్యాలో

వెండి చీలల కింద ఉయ్యాలో
ఎలబద్రి చెట్టుకు ఉయ్యాలో
ఏడు గింజల పత్తి ఉయ్యాలో
పాలపాల పత్తి ఉయ్యాలో
ముసల్ది వడికింది ఉయ్యాలో
వయసమ్మ వడికింది ఉయ్యాలో
చిన్నారి వడికింది ఉయ్యాలో
బాలత్త వడికింది ఉయ్యాలో
ఆపత్తి ఈ పత్తి ఉయ్యాలో
సంగడీ చారన్న ఉయ్యాలో
నేసెనమ్మ సాలె ఉయ్యాలో
ఆ చీర కట్టుకొని ఉయ్యాలో
కొంగల్ల బాయికి ఉయ్యాలో
కొంగలన్ని కూడి ఉయ్యాలో
ఆ చీర గట్టుక ఉయ్యాలో
హంసల్ల బాయికి ఉయ్యాలో
హంసలన్ని కూడి ఉయ్యాలో
ఆ చీర గట్టుక ఉయ్యాలో

ఎలబద్రి చెట్టు ఉయ్యాలో
ఏడే గింజలు ఉయ్యాలో
తక్కేడు పత్తి ఉయ్యాలో
పావురాయి పత్తి ఉయ్యాలో
ముత్యాలపత్తి ఉయ్యాలో
వన్నెల పత్తి ఉయ్యాలో
చిన్నెల పత్తి ఉయ్యాలో
బంగారు పత్తి ఉయ్యాలో
సాలె వానికిచ్చె ఉయ్యాలో
సొగదీయవట్టె ఉయ్యాలో
నెలకొక్క పోగు ఉయ్యాలో
కొంగల బాయికి ఉయ్యాలో
నీళ్ళకెల్ళినాది ఉయ్యాలో
కొంగంత చింపెను ఉయ్యాలో
హంసల్ల బాయికి ఉయ్యాలో
నీళ్ళకెల్ళినాది ఉయ్యాలో
అంచంత చింపెను ఉయ్యాలో
చిలుకలా బాయికి ఉయ్యాలో

చిలకల్ల బాయికి ఉయ్యాలో
చిలకలన్ని గూడి ఉయ్యాలో
ఆ చీర గట్టుక ఉయ్యాలో
పట్నంబు బాయెనె ఉయ్యాలో
దిగెనమ్మ ఆ చీర ఉయ్యాలో
అన్నరా ఓయన్న ఉయ్యాలో
ఏడాదికోసారి ఉయ్యాలో
ఆడపిల్లానని ఉయ్యాలో
కలిగెనే పెద్దన్న ఉయ్యాలో
ఏడంత్రాలనే ఉయ్యాలో
తీరైన బతుకమ్మ ఉయ్యాలో
వారిద్దరున్నరా ఉయ్యాలో
సంవత్సరానికి ఉయ్యాలో
తంగేడి పూలను ఉయ్యాలో
ఏడంత్రాలనే ఉయ్యాలో
పోయిరా గౌరమ్మ ఉయ్యాలో
మళ్ళ ఏడాదికి ఉయ్యాలో

నీళ్ళ కెల్లినాది ఉయ్యాలో
చింగులన్నీ చింపె ఉయ్యాలో
పట్నంబు పాయెనే ఉయ్యాలో
కొంగుబంగారమె ఉయ్యాలో
దివిటీలా మీద ఉయ్యాలో
అన్నరా పెద్దన్న ఉయ్యాలో
బతుకమ్మ పండుగ ఉయ్యాలో
మరువకు ఓయన్న ఉయ్యాలో
కన్నతల్లి వోలె ఉయ్యాలో
తీరైన బతుకమ్మ ఉయ్యాలో
పూవులెన్నో పెట్టి ఉయ్యాలో
వీరిద్దరున్నారా ఉయ్యాలో
ఒక్కసారె తల్లి ఉయ్యాలో
రాశిగా తెప్పించె ఉయ్యాలో
బతుకమ్మనే పేర్చే ఉయ్యాలో
పోయిరావమ్మ ఉయ్యాలో
మళ్ళీ రావమ్మ ఉయ్యాలో

# దసరా పాట

దసరా సందర్భంలో గురు దక్షిణ కోసం పిల్లలంతా రకరకాల వేషధారణలో విల్లంబులు ధరించి ఇల్లిల్లు తిరిగి కట్నకానుకలు అడిగేవారు. దసరా పాటలు పాడేవారు.

జయీా భవ విజయీా భవ
అనయంబు మేము విద్యాభ్యాసమునకు
అయ్యవారిని చాల నాశ్రయించితిమి
చయ్యన కళలెల్ల సంగ్రహించితిమి
పరగనాశ్వయుజ శుక్లపక్షమందు
తెరగొప్ప దీవించ వస్తిమిట మేము
శ్రీరస్తు విజయోస్తు దీర్ఘాయురస్తు
ధనకనక వస్తు వాహన సిద్ధిరస్తు
బాలకుల దీవెనలు బ్రహ్మదీవెనలు
ఘనముగా కట్నములు గ్రక్కున ఇచ్చి
సెలవియ్యుడే మాకు శీఘ్రముగాను
పట్టు పచ్చడమిచ్చి పదిమాడలిచ్చి

గట్టి శాలువలిచ్చి కడియంబులిచ్చి
అయ్యవారికి చాలు ఐదు వరహాలు
పిల్లవాండ్లకు చాలు పప్పుబెల్లాలు
కొబ్బర కురిడీలు కుండ బెల్లాలు
ఏదయా మీదయా మామీద లేదా?
పలుమార్లు మిమ్మెపుడు అడుగంగ రాము
అల్లుండ్రవలె గాదు అలిగి మిమ్మడుగ
చెల్లెండ్రవలె గాదు చెలగి మిమ్మడుగ
అల దొమ్మరులంగాదు ఆడి మిమ్మడుగ
మంత్రతంత్రము గాదు మాయచేనడుగ
ఇంత సేపుంచుట ఇది మీకు తగునా
దసరాకు వస్తిమని విసవిసలుపడక
రేపురా మాపురా మళ్ళీ రమ్మనక
చేతిలో లేదనక ఇవ్వలేమనక
ఇప్పుడే లేదనక అప్పివ్వరనక
ఇరుగుపొరుగువారు ఇస్తారు సుమ్మీ
శీఘ్రముగ పంపుడీ శ్రీమంతులారా

# దసరా – శమీ (జమ్మి) పూజ

శమీ శమయతే పాపం – శమీ శత్రువినాశినీ

అర్జునస్య ధనుర్ధారీ – రామస్య ప్రియదర్శినీ

శమీం కమల పత్రాక్షీం – శమీం కటకధారిణీమ్

ఆరోహతు శమీ లక్ష్మీం – నృణామాయుష్యవర్ధనీమ్

నమో విశ్వాసవృక్షాయ – పార్థశస్త్రాస్త్ర ధారిణే

త్వత్తః పత్రం ప్రతీష్యామి – సదా మే విజయీ భవ

ధర్మాత్మా సత్య సంధశ్చ – రామో దాశరథిర్యది

పౌరుషే చాప్రతిద్వంద్వ – శ్శరైనంజహి రావణం

అమంగళానాం – ప్రశమీం దుష్కృతస్య చ నాశినీం

దుస్స్వప్నహారిణీం ధన్యాం – ప్రపద్యేహం శమీం శుభమ్.

## జాజిరి పాట

1) జాజిరి జాజిరి జాజిరి జాజిరి

జాజిరి జాజిరి జాజిరి జాజిరి

ఆగుండీ గుండు ఇత్తడి గుండు

గుండువొాయి బండతో రమ్మని చెప్పె

బండతో గుండు నేను రానని చెప్పె
చెప్పేది చెప్పక కట్టెతో గొట్టె
కొట్టిన కట్టెనే చెట్టయి మొలిచే ॥జాజిరి జాజిరి॥

2) ఎద్దు కొట్టెర ఎదురు చొప్ప
పందిరి కొట్టెర పదును చొప్ప
చిన్నిల్లు చొప్ప పెద్దిల్లు చొప్ప
మిగిలిన చొప్ప సావడి చొప్ప
సావడి కింద దాచిన చొప్ప
ఈల్లింటి ముందర రూపాల (రూపాయల) కుప్ప
జాజిరి జాజిరి జాజిరి జాజిరి
జాజిరి జాజిరి జాజిరి జాజిరి

3) అది గుండు ఇది గుండు ఇత్తడిగుండు
గుండువాయి గుండువాయి మోతమోగెనె
మోతరాజు పోయి తాండూరు ఎక్కె
తాండూరంతా తికమకలాడే
నిలిచికొట్టురా నీలంబాయి
తలచికొట్టురా తాళంబాయి
ఏనుగుమీద వెంకట్రాయుడు

కోడిగుడ్డుగాడు కొట్టేలుగాడు
దంచుకపోయె జిలేబిగాడు
జాజిరి జాజిరి జాజిరి జాజిరి
జాజిరి జాజిరి జాజిరి జాజిరి

## కాముని పాట

శివుడు మన్మథ సంహారం చేయడం మనకు తెలిసిందే. ఆ మన్మథుడిని (కాముడు) ఊరేగింపుగా తీసుకొని వెళ్ళి పాటలు పాడుతూ కామదహనం చేస్తారు. ఆ సందర్భంలో పాడే కాముని పాట ఇలా ఉంటుంది.

కామకామైలో కాముడొచ్చిండు
కాముడొచ్చిండు కాళ్ళు గడుగుండి
మేమొచ్చినం శెనిగల్ దేరండి ॥ కామకామైలో ॥

శెనిగల్ దెచ్చెరా జల్కమాడెరా జల్కమాడెరా జామసెట్లుల్లా
జామసెట్లుల్ల నాడవన్నెలూ నాడవన్నెల రామ సిల్కరా
గుబురు గుబురు గున్నసింత ఇగురుపెట్టె కాలమాయె
నాలుగేయిల వనముల్లా నట్టనడుమా బొమ్మరిల్లు
॥ కామకామైలో ॥

బొమ్మరింటి దాని బిడ్డ దాని బిడ్డకులుకులాడి
కులుకులాడి ఎల్లమ్మా సిక్కుదీసి కొప్పుగట్టె
సిరిగంధం బొట్టు పెట్టె ॥ కామకామైలో ॥

రావె రత్నాంగి నీళ్ళకోదాము కాముడున్నాడు ఎట్ల వోదామే
ఎక్కడున్నాడే పగలకాముడు ఉప్పునీళ్ళ బాయికాడా
ఊరిమల్లె తోటకాడా ఉల్లిబంతులాడుతున్నాడే
మంచినీళ్ళ బాయికాడ మల్లెబంతూడున్నాడే
॥ కామకామైలో ॥

## హోలీ పాట

తెలంగాణ పల్లెల్లో కామదహనం చాలా గొప్పగా జరుగుతుంది. గ్రామీణ స్త్రీలు కాముణ్ణి గురించి "సెమ్మకేళిరహోలీ" అని పాడుతూ దీన్ని జరుపుకొంటారు. ఈ పాటతోపాటు ఎన్నో హోలీ పాటలు గ్రామీణులు పాడుతారు.

హోలీ హోలీర రంగ హోలీ – సెమ్మకేళిర హోలీ
కామూని కాంతల హోలీ – "
గుట్ట గుట్ట దిర్గినాడే – "

గుల్లెడంత పూవె దెచ్చె – ”

సెట్టు సెట్టు దిర్గినాడె – ”

శాటెడంత పూవు దెచ్చె – ”

గొల్లెంగ పూవు దెచ్చె – ”

## తీజ్‌పాట

1) తిజేరి ఒడలి కేర్‌ఘర్ మెలియె చోరి బాణ జారియే తిజోబరి

తిజేరి ఒడలి కేర్‌ఘర్ మెలియె చోరి బాణ జారియే తిజోబరి

తిజేరి ఒడలి కేర్‌ఘర్ మెలియె చోరి బాణ జారియే తిజోబరి

2) నవ దాటేరి నవసేహర్ బాయిరో పాలేణో

3) మారి నంగరిన్ దేకన్ రాజీ వేగి తీజ్ బాయిరో పాలేణో

మారి నంగరిన్ దేకన్ రాజీ వేగి తీజ్ బాయిరో పాలేణో

4) నవ దాటెరి నవసేహర్ బాయిరో పాలేణో

నవ దాటేరి నవసేహర్ బాయిరో పాలేణో

5) మారే కాంపలాన్ దేకన్ రాజీవేగి తీజ్ బాయిరో పాలేణో ॥మారే॥

నవదాటేరి నవసేహర్ బాయిరో పాలేణో

# ఎల్లమ్మ పాట - బోనాలు

కరీంనగరు జిల్లాలో ప్రచారంలో ఉండే ఈ పాటలో ఎల్లమ్మను సేవించే విధానం వర్ణింపబడింది.

ఏడేడు బోనాలతోనూ
ఏడేడు జమిటికెలతోనూ
కల్లులొట్లాతోనూ కోడిపుంజులతోనూ
సారి సీసాలతోనూ గొట్టెపోతులతోనూ
ఎల్లమ్మను గొల్తురూ వేడుకాతోను.......

# పీర్ల పండుగ పాట

| | |
|---|---|
| మొత్కుల్ల గొట్టిరి మొత్కుల్ల వాపిరి | ఆశన్న ఊశన్నెలాల్ |
| మొత్కుల్ల కడుపుల మౌలాలి పుట్టె | ” |
| బురుగుల్ల గొట్టిరి బురుగుల్ల వాడిరి | ” |
| బురుగుల్ల కడుపుల బుబాయి పుట్టె | ” |
| ఆశన్న ఊశన్న అన్నదమ్ములోయ్ | ” |
| ఆశన్న ఊశన్న ఏడ గూడిరోయ్ | ” |
| మక్క మసీదుకాడ మదిరేశాలకాడ | ” |
| ఆశన్న దోతులు ఊశన్న గట్టె | ” |

ఊశన్న దోతుల ఆశన్న గట్టె ”
ఆశన్న వంగీలు ఊశన్న దొడిగే ”
ఊశన్న వంగీలు ఆశన్న దొడిగే ”
ఆశన్న పట్కా ఊశన్న చుట్టే ”
ఊశన్న పట్కా ఆశన్న చుట్టే ”
ఆశన్న దుప్పటి ఊశన్న గప్పె ”
ఊశన్న దుప్పటి ఆశన్న గప్పె ”
ఆశన్న దుప్పటి అచ్చుమల్లెలోయ్ ”
ఊశన్న దుప్పటి ఊదులాడలోయ్ ”
సుక్క పొద్దున తామె లేసిరోయ్ ”
పలీల్ల తానాలే చేసిరోయ్ ”
అల్కుపూతోలు తామె చేసిరోయ్ ”
ఆడికెల్లి దామేడికచ్చిరోయ్ ”
తల్లిదగ్గరికి చేరవచ్చిరోయ్ ”
మాలిదగూడ వాల్లె జేసిరోయ్ ”
మేము సచ్చిన దినాంనాడే అమ్మా బీబీ పాత్మా ” 2
దండలు తీగి వొల్లెవడుతాయే మేము ”
మాలిదవోయి మన్ను అవుతదే ”

# 15. రాష్ట్ర చిహ్నాలు

మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నాలు ఉన్నవి.

| | | |
|---|---|---|
| రాష్ట్ర పక్షి | – | పాలపిట్ట |
| రాష్ట్ర జంతువు | – | జింక |
| రాష్ట్ర పుష్పం | – | తంగేడు పువ్వు |
| రాష్ట్ర వృక్షం | – | జమ్మిచెట్టు |

**పాలపిట్ట** : దసరా పండుగ రోజు దీనిని చూడడం శుభ సూచకమని ప్రజల విశ్వాసం. ఇవి రైతు నేస్తాలు. శ్రీరాముడు దీనిని దర్శించిన తర్వాతనే విజయం సాధించాడని ప్రతీతి.



**జింక** : జింక అప్రమత్తతకు, సునిశిత పరిశీలనకు, సామూహిక జీవనానికి, చురుకైన కదలికకు మారుపేరు. జింక ఎక్కడ ఉంటుందో అక్కడ సంపద సమృద్ధిగా ఉంటుందని విశ్వాసం.



**తంగేడు పువ్వు** : బతుకమ్మలో తంగేడు పువ్వే ముఖ్యం. బతుకమ్మ మన రాష్ట్ర పండుగ. పైడి వంటి తంగేడుతో బతుకమ్మకు ఎక్కడలేని అందం. ఆయుర్వేదం, యునానీ వైద్యాలలో దీనిని విరివిగా వాడుతారు.



**జమ్మిచెట్టు** : జమ్మి అంటే మనకు బంగారంతో సమానం. దసరాకు జమ్మికి విడదీయలేని అనుబంధం. జమ్మికి పర్యావరణ, ఆయుర్వేద ప్రాధాన్యత ఉన్నది. పురాణ గాథలతో దీనికి సంబంధమున్నది.



# 16. తెలంగాణ కళలు, వాద్యపరికరాలు

## తెలంగాణ కళలు

1) **ఒగ్గుకథ :** ఇది తెలంగాణా ప్రాంతానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన కళారూపం. చుక్కా సత్తయ్య, మిద్దె రాములు దీనికి ప్రాచుర్యం తెచ్చినవారిలో ప్రముఖులు.

2) **శారద కథలు :** తెలంగాణలో జానపద గాయకులుగా, భిక్షకులుగా జీవనాన్ని కొనసాగించేవారు శారదకాండ్రు. చారిత్రాత్మక వీరరస గేయాలకు వీరు ప్రసిద్ధి.

3) **బుర్రకథ :** యక్షగానం, జంగం కథల నుండి బుర్రకథ వచ్చిందని అంటారు. ప్రజా చైతన్య విషయాల ప్రచారానికి ఇది చాలా ఉపయోగకరం.

4) **తోలుబొమ్మలాట :** ఏదైనా కథలోని సన్నివేశాలను కళ్ళకు కట్టినట్లు పటం మీద చిత్రించి చూపే పద్ధతిగా ఇది ప్రారంభమై, తర్వాతి కాలంలో మార్పులు చెందింది.

5) **యక్షగానం :** జానపద – శిష్ట మార్గాల సమ్మేళనమే యక్షగానం. మనకు లభిస్తున్న యక్షగానాల్లో మొదటిది కందుకూరి రుద్రకవి రచించిన సుగ్రీవవిజయం.

6) **హరికథ :** ఇది సంగీత, సాహిత్యాల కలయిక. ఈ కథ చెప్పేవారిని భాగవతులు లేదా భాగవతార్ / భాగవతారిణి అంటారు.

7) **చిందు యక్షగానం :** అడుగులు వేసే పద్ధతిలో ప్రత్యేక వైవిధ్యం గల యక్షగానమే చిందు యక్షగానం. చిందు ఎల్లమ్మ, పిల్లిట్ల వెంకయ్యలు ఈ కళలో ప్రసిద్ధులు.

8) **చెక్కభజన :** భజన సంప్రదాయంలో చెక్క భజన ఒకటి. తెలంగాణాలో అన్ని జిల్లాల్లో ఈ బృందాలున్నవి.

9) **కోలాటం :** పాట, పాట లయకు తగిన నృత్యం, నృత్యానికి తగిన సంగీతం అన్నీ మేళవించిన కళ కోలాటం.

10) **బాలసంతులు :** తెలంగాణ ప్రాంతంలో బాల సంతులు భవిష్యత్తు చెప్తారు. వీరు తెల్లవారుజామున గంట వాయిస్తూ వస్తారు.

11) **తప్పెటగుళ్ళు :** ఇది అతి ప్రాచీన కళా నృత్య రూపకం. తప్పెటను ఛాతీపై పెట్టుకొని కొడతారు.

**12) గుసాడి నృత్యం :** ఈ నృత్యాన్ని ఆశ్వయుజ బహుళపాడ్యమి నుండి అమావాస్య వరకు చేస్తారు. ఇది గోండులకు సంబంధించినది.

ఇవేకాక బైండ్ల కథ, మదిలి నృత్యం, గొల్ల సుద్దులు, రంజు కళాకారులు, తోటి కళాకారులు, మందెచ్చులు, బుడబుక్కలు, ఆసాదులు, గంగిరెద్దులు, బందారు కళాకారులు, పంట కథలు, వీరముష్టులు, డోలి కళాకారులు, జముకులు, జంగాలు, భిక్షుకులు, పెద్దమ్మలు, వీధి బాగోతులు, చిందు భాగవతులు, పిట్టలదొర, పర్దాన్ కళాకారులు, డాడీల ప్రదర్శనలు, జోగాటలు, దొమ్మరాటలు మొ॥ ఎన్నో కళలు తెలంగాణలో ఉన్నవి.

## హస్త కళలు

**1) బిద్రి :** గాజు, లోహపు వస్తువులపై నైపుణ్యాన్ని ప్రదర్శించేకళ.

**2) ఫిలిగ్రీ :** ప్రధానంగా ఇది వెండి నగలకు సంబంధించిన కళ.

**3) నకాశి :** చక్కటి చిత్రకళకు నకాషి నిదర్శనం.

**4) నిర్మల్ :** పొనికి కలపతో చేసే అందమైన బొమ్మలకు నిర్మల్ ప్రసిద్ధి. వర్ణ చిత్రాలకు ఇది పెట్టిందిపేరు.

**5)** **పెంబర్తి :** పెంబర్తి కళ పూర్తిగా చేతిపని. ఇక్కడ తయారయ్యే ఇత్తడి కళారూపాలు, నగిషీలు, జ్ఞాపికలు కాకతీయుల కాలం నుండి పేరుపొందాయి.

**6)** **ఢోక్రా :** ఆదిలాబాదు ప్రాంతంలో ఇది ప్రసిద్ధిపొందింది. తడిమట్టి బొమ్మలపై మైనాన్నిపెట్టి కంచు, ఇత్తడి పోతబొమ్మలు చేస్తారు.

## చేనేత కళ

పోచంపల్లి 'టై అండ్ డై'కి మరియు 'ఇక్కత్' చీరలకు, నారాయణపేట, గద్వాల పట్టుచీరలకు ప్రసిద్ధి. కాజీపేట పిన్ లేదా బాబిన్ లేసుల కళకు ప్రసిద్ధమైంది. వరంగల్లు తివాచీలు, సిరిసిల్ల నూలు వస్త్రాలు ప్రసిద్ధి చెందినవి.

## చిత్ర కళ

తెలంగాణకు చిత్రకళలో ప్రత్యేక స్థానముంది. ప్రాచీన దేవాలయాలలో కనిపించే కుడ్య చిత్రాలు, అధునిక కాలంలో ఎందరో గొప్ప చిత్రకారులు సృష్టించిన తెలంగాణ కీర్తికి వన్నె తెచ్చినాయి.

పి.టి. రెడ్డి, కాపు రాజయ్య, కొండపల్లి శేషగిరి రావు వంటి వారితో

పాటు ఎంతో మంది వర్తమాన చిత్రకారులు తెలంగాణ జీవితాన్ని తమ చిత్రాలలో ఎంతో బాగా చిత్రిస్తున్నారు.

## నాట్య కళ

తెలంగాణలో అనేక నృత్యరీతులు ఉన్నాయి. గుసాడి నృత్యం ఎంతో ప్రసిద్ధమైనది. యక్షగానంతోపాటు అనేక జాతుల నాట్యరీతులు ఇక్కడ ఉన్నవి. తెలంగాణలో ప్రసిద్ధమైంది పేరిణి నృత్యం. ఇది కాకతీయుల కాలం నుండి ప్రసిద్ధి. దీనిని వెలుగులోకి తెచ్చినవాడు నటరాజ రామకృష్ణ. హైదరాబాదు చరిత్రలో భాగమతి, తారామతి, ప్రేమావతి నర్తకీమణులుగా ప్రఖ్యాతి పొందారు.

## శిల్ప కళ

తెలంగాణాలోని అనేక దేవాలయాలు శిల్పకళకు ప్రసిద్ధి. వేయిస్తంభాల గుడి, రామప్పగుడులు జాయపసేనాని నృత్తరత్నావళి ఆధారంగా నిర్మించబడ్డాయి. అలంపురం, డిచ్‌పల్లి రామాలయం, వరంగల్లు కోట, ఫణిగిరితో పాటు నాగర్జున సాగర్ నిర్మాణంలో బయటపడిన అనేక శిల్పాలు సౌందర్యానికి పెట్టింది పేరు.

# వాద్యపరికరాలు

1) పిల్లనగ్రోవి
2) ఢమరుకం
3) నగారాలు
4) డోళ్ళు
5) తాంబూర
6) కిన్నెర
7) కంజిర
8) తప్పెట/డప్పు
9) సన్నాయి
10) డోలు
11) తాళాలు
12) చేతికోలలు
13) మృదంగం
14) జమిడీకలు / బవనిక
15) నాగస్వరం
16) బుడబుడక
17) గుమ్మెటం
18) శంఖం
19) జేగంట
20) భేరి
21) ఏకనాదం
22) కొమ్ములు
23) తబల
24) వీరణాలు
25) బుడిగె
26) పెద్దడోలు
27) చిరుతలు
28) హార్మోనియం
29) ఒగ్గు
30) శారద
31) అందెలు
32) కటివాద్యం
33) గజ్జెలు
34) ఢక్క
35) డిమ్కి

# 17. మన పంటలు - ఆహారం

## బియ్యం

1) అన్నం
2) కిచిడీ
3) పులగం
4) పులిహోర
5) పరమాన్నం
6) బిర్యాని
7) (సకినాలు) చక్కిలాలు
8) సర్వపిండి / బిళ్ళవక్క / దౌరి / తప్పేలచెక్క
9) మురుకులు / మడుగులు
10) బిళ్ళలు (వడప్పలు, కారం అప్పాలు)
11) ఉప్పుడు పిండి / ఉప్పిడి పిండి
12) బియ్యం పిండి అట్లు (బొంగరాలు)
13) ఏపుడు బియ్యం
14) ఆనియపుకాయ బిళ్ళలు
15) ముద్ద పిండి
16) చేగోడీలు
17) వడియాలు
18) అప్పడాలు / కురోడీలు
19) అరిసెలు
20) చక్కెరపొంగలి/కట్టెపొంగలి

## జొన్న

1) జొన్న రొట్టె
2) జొన్న గట్క
3) జొన్న అంబలి
4) జొన్న రవ్వ ఉప్మా
5) జొన్న పేలాలు

## మొక్క జొన్న

1) మొక్కజొన్న రొట్టె
2) మొక్క గారెలు
3) మొక్క పేలాలు
4) మొక్క గుడాలు
5) మొక్క అట్లు

## పెసలు

1) మొలకలు
2) గారెలు
3) వడలు
4) అట్లు
5) లడ్డూలు (పెసరపిండి ముద్దలు)
6) మురుకులు
7) చట్నీ పొడి
8) వడియాలు

## శనగలు

1) గారెలు
2) గుడాలు
3) మొలకలు
4) మురుకులు
5) లడ్డూలు
6) బజ్జీలు
7) వడాలు
8) భక్ష్యాలు / పోలీలు
9) పునుకులు / పూర్ణాలు
10 పుట్నాలు

## రాగులు

1) జావ (సంకటి)
2) లడ్డు
3) పొడి

## సజ్జలు

1) రొట్టె
2) జావ (సంకటి)
3) లడ్డూ (ముద్దలు)

## నువ్వులు

1) లడ్డూలు
2) నూల రొట్టెలు
3) నూల బూరెలు
4) నూల కర్జెలు
5) నూల పొడి
6) ఫలహారాల్లో, వంటల్లో వాడుతారు

## కందులు

1) పప్పు
2) పప్పుచారు
3) కందిపొడి 4) చట్నీ

## పల్లీలు

1) లడ్డూలు, పల్లీ పట్టీలు
2) చట్నీ 3) పల్లీపొడి
4) కూరల్లో, పులిహోరలో ఇతర పదార్థాలలో వాడుతారు.

## చెరుకు

1) చక్కెర 2) బెల్లం
3) రసాలు (జ్యూస్)
4) మిఠాయిలు/తీపిపదార్థాలు

## బబ్బెర్లు / బొబ్బర్లు

1) గుడాలు 2) గారెలు

# 18. మన ఆటలు

1) కచ్చకాయలు
2) తొక్కుడుబిళ్ల
3) కుంటుడాట
4) తాడాట
5) కాసెపుల్ల ఆట
6) వెన్నెల కుప్పలు
7) ఓమన గుంతలు / వామన గుంటలు
8) దస్తీ ఆట
9) చెమ్మచెక్క
10) దాల్‌దడి (పుంగీలు పూయడం)
11) నేలబండ
12) పులి – మేక
13) అష్ట చెమ్మ
14) పచ్చీసు
15) బారాకట్ట
16) దాగుడు మూతలు
17) చిర్రగోనె / గిల్లిదండా
18) కోతికొమ్మచ్చి
19) గోలీలాట
20) చార్‌పత్తర్
21) నాలుగుస్తంభాలాట

22) లగోరి (వరంపీట్)

23) చెడుగుడు (కబడ్డీ)

24) పిట్టగూళ్ళాట

25) మర్రి గళ్ళాట (పొడుగు కర్ర ఆట)

26) బొంగరాలాట

27) వీపున చెండు

28) ఉప్పు తెచ్చె ఆట

29) ముక్కుగిచ్చే ఆట

30) బంతి (చెండు) ఆటలు

31) వంగుడు – దుంకుడు

32) ఎక్యాలాట (రాళ్ళతో)

33) సలాకాట (దిగుడు పుల్ల ఆట)

34) రాజు, రాణి, మంత్రి, దొంగ

35) గుడుగుడుకుంచం

36) చీపురుపుల్ల ఆట

37) పత్తాలాట

38) గుజ్జెన గుండ్లు

39) చిత్తు బొత్తాట

40) పాచికలాట

41) బొమ్మల పెండ్లిండ్లు

42) పులిజూదం

43) చిత్తాట

44) ఒప్పుల కుప్ప

# 19. నీతి పద్యాలు

1) ఆ॥వె॥ తల్లి దండ్రి మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి? వాడు గిట్టనేమి?
పుట్టలోని చెదలు పుట్టదా? గిట్టదా?
విశ్వదాభిరామ వినురవేమ!

**– వేమన**

2) ఆ॥వె॥ అనగ ననగ రాగ మతిశయిల్లుచు నుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ

**– వేమన**

3) కం॥ వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
గనికల్ల నిజము తెలిసిన
మనుజుడె పో నీతిపరుడు మహిలోసుమతీ!

**– బద్దెన**

4) కం॥ తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!

**– బద్దెన**

5) చ॥ చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణసంయుతులెవ్వరు
మెచ్చురెచ్చటం
బదునుగ మంచి కూర నలపాకము చేసిననైన నందు నిం
పొదవెడు నుప్పులేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!

**– మారద వెంకయ్య**

6) మ॥ కొడుకుల్ పుట్టరటంచు నేడ్తురవివేకుల్ జీవనభ్రాంతులై
కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రునకనేకుల్ వారిచే నేగతుల్
వడిసెం బుత్రులు లేని యా శుకునకుం బాటిల్లనే దుర్గతుల్
చెడునే మోక్షపదం బపుత్రకునకున్ శ్రీకాళహస్తీశ్వరా!

**– ధూర్జటి**

7) శా॥ ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై
యారంభించి పరిత్యజింతురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్ననిహన్యమాను లగుచున్ ధృత్యున్న
తోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్

**– ఏనుగు లక్ష్మణకవి**

8)తే॥ తివిరి యిసుమున తైలంబు దీయవచ్చు
తవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు
చేరి మూర్ఖుల మనసు రంజింపరాదు

**– ఏనుగు లక్ష్మణకవి**

9) కం॥ ఒరు లేయవి యొనరించిన
నరవర, యప్రియము దన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములకెల్లన్

**– తిక్కన**

10) ఉ॥ నోచిన తల్లిదండ్రికి తనూభవు డొక్కడె చాలు మేటి, చే
చాచనివాడు, వేరొకడు చాచిన లేదన కిచ్చువాడు, నో
రాచి నిజంబుకాని పలుకాడనివాడు, రణంబులోన మేన్
దాచనివాడు భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

**– కంచర్లగోపన్న (రామదాసు)**

11) సీ॥ తల్లి గర్భమునుండి ధనము తేడెవ్వడు
వెళ్ళిపోయెడినాడు వెంటరాదు
లక్షాధికారైన లవణమన్నమె కాని
మెఱుగు బంగారంబు మ్రింగఁబోడు
విత్తమార్జన చేసి విఱ్ఱవీగుటె కాని,
కూడఁబెట్టిన సొమ్ముఁ గుడువఁ బోడు
పొందుగా మఱుగైన భూమిలోపల పెట్టి
దానధర్మము లేక దాచి దాచి

తే॥ తుదకు దొంగల కిత్తురో? దొరలకవునొ?
తేనె జుంటీగలియ్యవా తెరువరులకు
భూషణవికాస! శ్రీ ధర్మపుర నివాస
దుష్టసంహార! నరసింహ! దురితదూర!

**– కాకుత్థ్సం శేషప్పకవి**

# 20. తెలంగాణను పరిపాలించిన రాజవంశాలు

తెలంగాణకు అతి ప్రాచీన చరిత్ర ఉన్నది. వేల ఏళ్ళ క్రితమే ఈ ప్రాంతం నాగరికతతో విలసిల్లింది. ప్రపంచానికి ఉక్కును పరిచయం చేసిన ఘనత తెలంగాణది. దానిలోని ఎన్నో ప్రాంతాలు, నగరాలు శక్తిమంతులైన రాజుల పాలనలో అభివృద్ధి చెందినాయి.

**తెలంగాణను పరిపాలించిన రాజవంశాలు :**

- శాతవాహనులు (క్రీ.పూ. 250 – క్రీ.శ. 200)
- ఇక్ష్వాకులు (క్రీ.శ. 225 – క్రీ.శ. 300)
- వాకాటకులు (క్రీ.శ. 250 – క్రీ.శ. 375)
- విష్ణుకుండినులు (క్రీ.శ. 380 – క్రీ.శ. 624)
- బాదామి చాళుక్యులు (క్రీ.శ. 540 – క్రీ.శ. 755)
- రాష్ట్రకూటులు (క్రీ.శ. 750–973)
- వేములవాడ చాళుక్యులు (క్రీ.శ. 750–973)

- కల్యాణీ చాళుక్యులు క్రీ.శ. 973- 1189 (పశ్చిమ చాళుక్యులు)
- ముదిగొండ చాళుక్యులు (క్రీ.శ. 850-1200)
- కందూరి చోడులు (క్రీ.శ. 1040-1290)
- పొలవాసపాలకులు (వెన్గొండ వంశీయులు) (క్రీ.శ. 1075-1160)
- కాకతీయులు (క్రీ.శ. 1163-1323)
- ముసునూరి నాయకులు 13వ శతాబ్దం - 14వ శతాబ్దం (1326-1366)
- పద్మ నాయకులు (1326-1482)
- కళింగ గాంగులు (క్రీ.శ.5వశతాబ్దం - 15వ శతాబ్దం)
- గజపతులు (క్రీ.శ. 1434-1538)
- బహమనీ సుల్తానులు (1341-1518)
- కుతుబ్‌షాహీలు (1496-1687)
- మొఘలులు (1687-1724 ఇది మొఘలులు తెలంగాణలో పరిపాలించిన కాలం)
- అసఫ్ జాహీలు (1724-1948)

# 21. తెలంగాణ చరిత్ర

## తెలంగాణ చరిత్ర :

- గోండుల ప్రాచీన ఉత్పత్తి కథ ప్రకారం 'టేకం, మార్కం, పూసం, తెలింగం' అను నల్గురు మూలపురుషులు ఉన్నారు.
- ఆరుద్ర అభిప్రాయం ప్రకారం 'తెలింగం' ప్రాచీన జాతి మూల పురుషుడు.
- 'తలైంగ్' జాతివారి నివాసంవల్ల 'తిలింగ', 'తెలుంగు' పదాలు వాడుకలోకి వచ్చాయని ఖండవల్లి సోదరుల భావన.
- గ్రీకు శాస్త్రజ్ఞుడు టాలెమి తన యాత్రాచరిత్రలో 'టిలింగాన్' పదాన్ని పేర్కొన్నాడు.
- 'తిలింగ' శబ్దమే 'తెలుంగు' శబ్దానికి మూలం.
- 'తెలుంగు' 'గణం' కలిసి 'తెలుంగణం'గా మారినట్లు భావన.
- క్రీ.శ. 1417 నాటి మెదక్ జిల్లా తెల్లాపూర్ శాసనంలో 'తెలుంగణ' పదం, 1510 వెలిచర్ల శాసనంలో 'తెలంగాణ' పదం ప్రయోగించబడినవి.

## తెలంగాణలో దేశ స్వాతంత్రోద్యమ కాలం నుండి 2014 జూన్ 2 వరకు జరిగిన ముఖ్య సంఘటనలు :

- 1883 అక్టోబర్ 19 : జాతీయ భావస్ఫూర్తి సమావేశం.
- 1895 ఆర్యసమాజ్ స్థాపన.
- 1906 జగన్మిత్రమండలి స్థాపన.
- 1921 నవంబర్ 12 : ఆంధ్ర జనసంఘస్థాపన తీర్మానం.
- 1926 తెలంగాణలో వాక్, సమావేశ స్వాతంత్ర్యాల నిషేధం.
- 1930 మార్చ్ (3–5) : తెలంగాణ ఆంధ్ర మహాసభ తొలి సమావేశాలు – జోగిపేట – మెదక్‌జిల్లా.
- 1933 ఉద్యోగాలు ముల్కీ వారికే అనే నిర్ణయం.
- 1948 సెప్టెంబర్ 17 : హైదరాబాద్ రాష్ట్రం భారత్‌లో విలీనం. దక్కన్ రేడియోలో నిజాం ప్రకటన.
- 1952 ముల్కి ఉద్యమం, సికింద్రాబాద్.
- 1969 మే 1 : తెలంగాణ 'డిమాండ్స్ డే' నిర్వహణ.
- 1971 కేంద్ర ప్రభుత్వ పంచ సూత్ర పథక ప్రకటన (తెలంగాణ)

- ♦ 1972 అక్టోబర్ 3 : ముల్కి నిబంధనలు రాజ్యాంగ బద్ధమని సుప్రీంకోర్టు తీర్పు.
- ♦ 1985 డిసెబంర్ 30 : 610 జి.వొ. జారీ.
- ♦ 1997 మార్చ్, ఆగస్టు, డిసెంబర్ : స్టేడియం, భువనగిరి, సూర్యాపేట, వరంగల్ సభలు.
- ♦ 2001 ఏప్రిల్ 27 : 'తెలంగాణ రాష్ట్ర సమితి' ఆవిర్భావం.
- ♦ 2001 ఏప్రిల్ : సి.డబ్ల్యు.సి.లో తెలంగాణ కోసం రెండో ఎస్.ఆర్.సి.కై తీర్మానం.
- ♦ 2001 జూన్ 25 : గిర్‌గ్లానీ కమిటీ నియామకం.
- ♦ 2005 ప్రణబ్ ముఖర్జీ ఉపసంఘం.
- ♦ 2009 నవంబర్ 29: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిరాహారదీక్ష మొదలు.
- ♦ 2009 డిసెంబర్ 9 : కేంద్ర ప్రభుత్వంచే తెలంగాణ రాష్ట్ర ప్రకటన – కే.సీ.ఆర్.దీక్ష విరమణ.
- ♦ 2010 ఫిబ్రవరి 3 శ్రీకృష్ణకమిటి ఏర్పాటు.

- ♦ 2011 ఫిబ్రవరి 17 – మార్చి 4 : సహాయనిరాకరణ ఉద్యమం. (ప్రత్యేక తెలంగాణాకై)
- ♦ 2011 మార్చ్ : రైల్ రోకో (ప్రత్యేక తెలంగాణాకై)
- ♦ 2011 మార్చి 10 : ప్రత్యేక తెలంగాణకై ట్యాంక్‌బండ్‌పై మిలియన్ మార్చ్ ఉద్యమం నిర్వహించబడింది.
- ♦ 2011 జులై : తెలంగాణ ఎమ్.ఎల్.ఎ.ల రాజీనామ
- ♦ 2011 సెప్టెంబర్ 13 : సకల జనుల సమ్మె ప్రారంభం
- ♦ 2011 సెప్టెంబర్ 13 : సకల జనుల సమ్మె ప్రారంభం.
- ♦ 2012 సెప్టెంబర్ 30, సాగరహారం.
- ♦ 2013 హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సి.డబ్ల్యు.సి. ప్రకటన.
- ♦ 2013 అక్టోబర్ 3: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం.
- ♦ 2013 డిసెంబర్ 5: తెలంగాణ ఏర్పాటు ముసాయిదా బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం.

- 2014 ఫిబ్రవరి 13: తెలంగాణ ఏర్పాటు (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది.)
- 2014 ఫిబ్రవరి 18: లోక్‌సభలో తెలంగాణ ఏర్పాటు బిల్లుకు ఆమోదం.
- 2014 ఫిబ్రవరి 20: రాజ్యసభలో తెలంగాణ బిల్లుకు ఆమోదం.
- 2014 మార్చ్ 1: తెలంగాణ ఏర్పాటు బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర.
- 2014 మార్చ్ 4: ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ జూన్ 2, 2014 నుంచి అధికారికంగా అమలులోకి వస్తుందని కేంద్ర హోంశాఖ ప్రకటన.
- 2014 జూన్ 2: భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం.
- 2014 జూన్ 2: తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రమాణ స్వీకారం.